జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 14 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 289 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండలం రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# బక్రీద్ సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు







**హైదరాబాద్ మే 13 ( ప్రజా జ్యోతి ) :**

రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా తెలంగాణ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. శాంతిభద్రతలు, సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.బుధవారం అన్ని జిల్లాల పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

**అక్రమ పశువుల రవాణాపై ప్రత్యేక నిఘా**

బక్రీద్ సందర్భంగా అక్రమంగా పశువుల రవాణా, స్మగ్లింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ వైపు మొత్తం 52 అంతర్రాష్ట్ర చెక్ పోస్టులుఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని తెలిపారు.

**చట్టాలను కఠినంగా అమలు చేయాలి**

కౌ స్లాటర్ యాక్ట్ 1977, ట్రాన్స్‌పోర్ట్ ఆఫ్ అనిమల్స్ రూల్స్ 1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు అనిమల్స్ యాక్ట్ 1960 నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని డీజీపీ స్పష్టం చేశారు. పశువుల రవాణాకు సంబంధించిన ఫిట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్, ఫిట్ ఫర్ స్లాటర్ సర్టిఫికెట్లను ప్రతి చెక్‌పోస్ట్ వద్ద పూర్తిగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

సోషల్ మీడియాలోనూ ప్రత్యేక నిఘా

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ హెచ్చరించారు. అలాంటి పోస్టులు పెట్టిన వారిని గుర్తించి పోలీస్ స్టేషన్లకు పిలిపించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు

ఖురేషీ సంఘాలు, గోరక్షణ గ్రూపులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని డీజీపీ సూచించారు. కేవలం అనుమానం ఆధారంగా రోడ్లపై ఆందోళనలు చేయడం, వాహనాలను అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**శాఖల మధ్య సమన్వయం కీలకం**

పోలీసులు, మున్సిపల్ శాఖ, పశుసంవర్ధక శాఖ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం అవసరమని డీజీపీ తెలిపారు. జిల్లా, ఫీల్డ్ స్థాయిలో ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి సమాచారం పంచుకోవాలని సూచించారు.





## తిమ్మాపూర్ లో హరీష్ రావును స్వాగతం పలికిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

**కొత్తూర్ మే 13 (ప్రజా జ్యోతి)**

నందిగామ మండలం చేగూర్ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి హరీష్ రావుకి తిమ్మాపూర్ చౌరస్తా వద్ద నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని హరీష్ రావు కి ఆత్మీయ

## గులాబీ నేత చిర్రా రవీందర్ యాదవ్‌కు అవకాశం దక్కేనా..?

**ఆస్తులు అమ్ముకుంటూ పార్టీ కోసం 18 ఏళ్లుగా పని చేస్తున్న చిర్రా రవీందర్ యాదవ్**

**-డబ్బు సంపాదన కోసం గోడ దూకిన నేతలే ఎక్కువ**

**- ఎన్నికలు అనగానే తిరిగి వచ్చి కలరింగ్ ఇస్తున్న లీడర్లు**

**శేరిలింగంపల్లిలో అవకాశవాదులకే పట్టం కడుతారా..?**

**- అక్రమార్కులను అందలం ఎక్కిస్తే పార్టీ నష్టపోతుంది చిర్ర రవీందర్ యాదవ్**

**ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ కు అవకాశం ఇవ్వాలని కార్యకర్తల డిమాండ్**

**శేరిలింగంపల్లి, మే 13 (ప్రజాజ్యోతి):**

గులాబీ దళపతి కేసీఆర్ మాటే శిరోధార్యంగా భావించే నేతలు చాలా అరుదుగా ఉంటారు. అలాంటి కోవలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన ఉద్యమ కారులు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్.. మాజీ సీఎం కేసీఆర్ మాటే శాసనంగా భావిస్తూ మొదటి నుంచి పార్టీ కోసం పని చేస్తూ వస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం మొదలు నుంచి నేటి వరకు ఒకటే మార్గం, ఒకటే జెండాగా నిలుస్తూ,గులాబీ జెండాను తన బుజాలపై మోస్తూ వచ్చారు. శేరిలింగంపల్లిలో గులాబీ జెండా పట్టుకోవడానికి భయపడిన కాలం నుంచి నికార్సైన గులాబీ కార్యకర్తగా చిర్రా రవీందర్ యాదవ్ ఎలుగెత్తి చాటుతూ వచ్చారు. -

మిగతా2లో



# అధైర్య పడోద్దు అండగా ఉంటాం

**- మోడల్ స్కూల్ టీచర్ రవీందర్ గౌడ్ కుటుంబానికి ఎమ్మెల్సీ మల్క కొమరయ్య భరోసా**

**- ప్రాణాపాయ స్థితిలో మోడల్ స్కూల్ టీచర్, తపస్ యూనియన్ సభ్యులు మందడి రవీందర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,మే 13 (ప్రజాజ్యోతి):**

వడదెబ్బ, మల్టిపుల్ ఆర్గాన్ ఇన్ఫెక్షన్ సమస్యతో సికింద్రాబాద్ యశోద లో 5 రోజులుగా వెంటిలేషన్ పై కొనసాగతున్న ట్రీట్మెంట్ విషయం తెలిసి బుధవారం తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్ తో కలిసి ఆస్పత్రిలో రవీందర్ గౌడ్ పరామర్శించిన ఎమ్మెల్సీ కొమరయ్య అనంతరం రవీందర్ గౌడ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన ఎమ్మెల్సీ కొమరయ్య,టీచర్ రవీందర్ గౌడ్ తర్వగా కోలుకునేలా మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించిన ఎమ్మెల్సీ కొమరయ్య మోడల్ స్కూల్ టీచర్ రవీందర్ గౌడ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, సిద్దిపేట జిల్లా ఇర్కోడ్ టీ జి ఎం ఎస్ లో తెలుగు పి జి టి గా పనిచేస్తున్న రవీందర్ గౌడ్ గత 5 రోజులుగా వడదెబ్బ, మల్టిపుల్ ఆర్గన్ ఇన్ఫెక్షన్ సమస్యతో సికింద్రాబాద్ యశోధలో వెంటీలేషన్ పై చికిత్స పొందుతున్నారు.ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ మల్క కొమరయ్య బుధవారం సాయంత్రం తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్ తో కలిసి హుటాహుటిన ఆస్పత్రికి వెళ్లి పేషంట్ (రవీందర్ గౌడ్ ) ను పరామర్శించారు. అనంతరం రవీందర్ గౌడ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. రవీందర్ రెడ్డి కోలుకునేలా తమ వంతుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఆతర్వాత టీచర్ రవీందర్ గౌడ్ కు ట్రీట్మెంట్ చేస్తున్న డాక్టర్ తో మాట్లాడి ప్రస్తుతం హెల్త్ కండీషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.రవీందర్ గౌడ్ తర్వగా కోలుకునే మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన మోత్కూర్ గ్రామ పెద్దలు



**దోమ మే 13 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సండి క్రిష్ణయ్య అన్న కుమారుడు సండి శ్రీనివాస్ వివాహం బుధవారం నాడు అంగరంగవైభవంగా జరిగింది.ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఆనంద్ కుమార్ మరియు జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్ సంపెల్లి చెన్నయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గట్టు శంకర్,కుటుంబ సభ్యులు సండి క్రిష్ణయ్య మరియు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ టు కరన్‌కోట్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**బషీరాబాద్ మే 13 ప్రజాజ్యోతి:** బషీరాబాద్ నుండి కరన్ కోట్ వరకు జరుగుతున్న సుమారు రూ30 కోట్ల డబ్బులు రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పరిశీలించారు. జీవన్గి మజీద్ బుషపొల్ల వాడు సమీపంలో నిర్మాణంలో ఉన్న కల్వర్టును సందర్శించి పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించేందుకు ప్రభుత్వము కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఇట్టి పనులు వెంటనే పూర్తయితే తాండూర్ నుండి జీవన్గి రావడానికి చాలా దగ్గరవుతుందని పేర్కొన్నారు. స్థానికులు కూడా పనులు త్వరగా పూర్తి అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం సి చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, సర్పంచ్ రాజ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, సంగారెడ్డి, బాలకృష్ణ, కాజా మియా, నర్సింలు, నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాపై కఠిన నిఘా

**– జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




**వికారాబాద్ ప్రతినిధి, మే 13 (ప్రజా జ్యోతి):** బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పి స్నేహ మెహర అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో జంతు సంక్షేమం, గోవధ నిషేధ చట్టాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా శాఖల మధ్య సమన్వయం పెంచుతూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశువులను తరలించేముందు తప్పనిసరిగా వెటర్నరీ ధ్రువీకరణ పొందాలని, నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగించనున్నట్లు ఎస్పి తెలిపారు. అదేవిధంగా సీజ్ చేసిన పశువులకు సరైన ఆశ్రయం, ఆహారం, నీటి సౌకర్యాలు కల్పించాలని, వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులకు సూచించారు. సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణతో శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ సహా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నీట్ లీక్‌లతో విద్యార్థుల భవిష్యత్తు చీకటిలో… కేంద్రంపై తీవ్ర విమర్శలు

**– డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ ప్రతినిధి, మే 13(ప్రజా జ్యోతి): దేశవ్యాప్తంగా దాదాపు 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసినట్లు నీట్ పరీక్షల లీక్ ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరీక్షకు రెండు రోజుల ముందే ప్రశ్నాపత్రాలు మార్కెట్లో అందుబాటులోకి రావడం కేంద్ర విద్యా శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు. పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని స్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని, విద్యార్థులపై పడుతున్న మానసిక ఒత్తిడి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. ఈ ఘటనకు బాధ్యులైన నేరస్తులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే సందర్భంలో బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఆయన పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో పలుమార్లు నీట్ పరీక్ష లీక్ కావడం ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని అన్నారు. విద్యా వ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకువచ్చి, విద్యార్థుల్లో నమ్మకం కల్పించడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని డాక్టర్ ఆనంద్ పేర్కొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక నిఘా :- కలెక్టర్ ఆదేశాలు






**వికారాబాద్ ప్రతినిధి, మే13(ప్రజా జ్యోతి):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రత్యేక అధికారులు ప్రతిరోజు సందర్శించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆదేశించారు. బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం సూచించిన విధంగా వరి సేకరణ వేగవంతం చేయాలని, మిల్లుల వద్ద సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని రవాణా, కూలీల సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మే 31 నాటికి పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని, 2 బిహెచ్‌కే ఇళ్ల కోసం స్థలాల గుర్తింపుపై మే 28లోపు నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను మండల, డివిజన్ స్థాయిలోనే పరిష్కరించి, 30 రోజుల్లో చర్యలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో దరఖాస్తుదారులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, పౌరసరఫరాల శాఖ అధికారి సుదర్శన్, మేనేజర్ మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, సహకార అధికారి నాగార్జున, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి







**బషీరాబాద్ మే13(ప్రజా జ్యోతి):** బషీరాబాద్ మండల్ జీవన్గిమాజీ సర్పంచ్ పోతురాజు రాములు మనుమడు అజయ్, బోయిని నర్సింలు కుమారుడు లక్ష్మీనారాయణ, జుంటుపల్లి ఖాసిం తమ్ముని కుమారుని వివాహపెళ్లి వేడుకలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, ఆత్మ కమిటీ శంకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్రెడ్డి, వడ్డే శ్రీనివాస్ ,హంపి రెడ్డి, సంగారెడ్డి, వెంకట్ రెడ్డి, కురుపతి,ఖాజామియా, బాలకృష్ణ, నర్సింలు అంజిలప్ప, నర్సింలు, ప్రభాకర్, వెంకటయ్య మైబుబ్, అమృత్ రెడ్డి, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి


**– సిపిఐ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్**



**కుత్బుల్లాపూర్ మే 13(ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ (న్ఈఈటీ) పరీక్షలో వరుసగా జరుగుతున్న అవకతవకలు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ తీవ్రంగా ఖండించారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు అపారమైన శ్రమ, ఖర్చుతో ఈ పరీక్షకు సిద్ధమవుతుంటే, ప్రశ్నాపత్రాల లీకేజీలు, మాస్ కాపీయింగ్, మార్కుల మానిప్యులేషన్ వంటి ఘటనలు విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని ఆయన అన్నారు. బీజేపీ మోడీ అవలంబిస్తున్న విధానాలు విద్యను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి నెట్టివేయడం, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలహీనపరచడం వల్లే ఇటువంటి అవినీతి పెరుగుతోందని ఉమా మహేష్ పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభకు న్యాయం జరగాలంటే పరీక్షల నిర్వహణలో సంపూర్ణ పారదర్శకత ఉండాలని, కేంద్ర ప్రభుత్వం మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (న్ టీ ఏ) వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన అక్రమాలకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, అక్రమాలకు బీజేపీ పూర్తిగా సహకరిస్తున్నట్లు కనిపిస్తుందని,మేము నిజాయితీ పరులం అని అబద్దాలు చెప్పుకోవడం బీజేపీ కె చెల్లిందని,నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను సహించబోమని, అవసరమైతే విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాలు చేపడతామని ఉమా మహేష్ హెచ్చరించారు.ఉమా మహేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా

## నాగిరెడ్డి కాలనీలో పర్యటించిన మల్కాజిగిరి ఇంచార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి -- డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి హామీ





**మల్కాజిగిరి, మే 13: (ప్రజా జ్యోతి):** అల్వాల్ సర్కిల్ నాగిరెడ్డి కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిశీలించేందుకు మల్కాజిగిరి ఇంచార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నివాసితులతో కలిసి కాలనీలో తిరుగుతూ అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. కాలనీలో చాలా కాలంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండటం వల్ల దోమల వ్యాప్తి పెరిగి ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని వివరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విన్న తోట లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ… నాగిరెడ్డి కాలనీలో డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు త్వరలోనే డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం తమ బాధ్యత అని, కాలనీలో ఉన్న ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.

అలాగే స్థానిక ప్రజలు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు తెలుసుకోవడం ద్వారా మెరుగైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో , కేబుల్ శేఖర్, డివిజన్ ప్రెసిడెంట్ సంజీవ్ గౌడ్, కృష్ణ గౌడ్, కిరణ్, దేవేందర్, సంజీవ, భాస్కర్, మల్లెల శివ, అశోక్ రెడ్డి, వీనస్ మేరీ, లక్ష్మి, బబిత, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ అధ్యక్షుడు అజయ్, రవికాంత్, మహీంద్రా రెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీనివాస్, నరసింహులు, వెంకటేశ్వర్లు, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## గురుకుల విద్యా పీఠ్ లో ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు...



**ఇబ్రహీంపట్నం 13 మే ప్రజాజ్యోతి:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురుకుల విద్యాపీఠ్ లో ప్రజాప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఆర్డిఓ అనంతరెడ్డి హాజరయ్యారు. నియోజకవర్గంలోని గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొనగా… విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, ప్రజాప్రతినిధుల పాత్ర, తల్లిదండ్రులకు కల్పించాల్సిన అవగాహన గురించి ఎమ్మెల్యే వారికి వివరించారు. బాలకార్మిక వ్యవస్థ పూర్తిగా నిర్మూలన, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, ఉత్తమ ఫలితాలు, ఆధునిక ప్రపంచంలో వస్తున్న మార్పులకనుగుణంగా ఉపాధ్యాయులు, భోదనతీరు అప్డేట్ కావటంలాంటి అంశాలను విద్యానిపుణులు ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు....

# ఎక్సైజ్ చట్టల నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మద్యం షాపులు తొలగించాలి

**–సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్**

**శేరిలింగంపల్లి, మే 13 (ప్రజాజ్యోతి):** గండిమైసమ్మ చౌరస్తా నుండి మియాపూర్ వరకు మెయిన్ రోడ్డు పై ఉన్న మద్యం పాలసీలకి విరుద్ధంగా ఉన్న మద్యం షాపులను వెంటనే తొలగించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పోలీసు సీఐకీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ మద్యం పాలసీ ప్రకారం మెయిన్ రోడ్డులు, జాతీయ రహదారులో,గుడులు, పాఠశాలలకు కనీసం వంద మీటర్ల దూరంలో మద్యం విక్రహించాలి అని గుర్తు చేశారు.కానీ రహదారులో మద్యం పాలసీకి వెతిరేకంగా మెయిన్ రోడ్డుపై ఏదేచ్చగా మద్యం విక్రయలు కొనసాగుతున్నాయి అని అన్నారు.ముఖ్యంగా వి- లిక్కర్,చివాస్ వైన్ షాప్, స్పిరిట్ వైన్ షాప్, ఎస్విడీ లిక్కర్ షాప్ తదితర మద్యం షాప్ల ఎక్సైజ్ పాలసీ,నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేస్తున్నారు అని వారు అన్నారు. రీసెంట్గా వి-లిక్కర్ వైన్ షాప్ వద్ద రహదారి పై వెళు _న్న ఒక షిఫ్ట్ కారు సడన్ గా వి-లిక్కర్ వైన్ షాప్ వద్ద ఆగడం వల్ల వెనక నుండి వస్తున్న వాటర్ ట్యాంక్ కారును బలంగా గుద్దడం వల్ల కారు వెనక భాగం డ్యామేజ్ అయింది.అలాంటి అనేక సంఘటనలు రహదారుల పై జరగడం సర్వసధారణం అవుతున్నాయి.తద్వారా అమాయకుల ప్రాణాలు పోతున్నాయి అని అన్నారు. కనుక మద్యం పాలసీ,నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న మద్యం షాపులను వెంటనే తొలగించాలని, అలాగే నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్, ఇంద్రన్న కాలనీ, రాజీవ్ గృహకల్ప, సాయి నగర్,ఎన్టీఆర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్,ఇందిరమ్మ కాలనీ,తదితర ప్రాంతాలలోని మద్యం బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నాకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.




# ఆంజనేయ స్వామి మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శం





**– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**– నందిగామ మండలం చేగూరు గ్రామంలో భారీ ఎత్తున శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట..**

**– మాజీ ఎంపీపీలు శివ శంకర్ గౌడ్, ప్రియాంక గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు..**

**– భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు, ప్రముఖులు**

**కొత్తూర్ మే 13 (ప్రజా జ్యోతి):** స్వామి భక్తికి.. అజయ శక్తికి.. అద్వితీయమైన సాహసాలకు ప్రతీక ఆంజనేయ స్వామి అని, ఆయన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం చేగూరు గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్, ప్రియాంక గౌడ్ ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విగ్రహ ప్రతిష్టాపన, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గ్రామంలో మంచి నాయకత్వం ఉందని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలుపంచుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. ఈ గ్రామం ఆధ్యాత్మిక క్షేత్రం గా వెలుగొందాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి పైన ఆంజనేయస్వామి దయ ఉండాలని ఆ స్వామిని వేడుకున్నానని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో మాత్రమే ఉండాలని, దైవకార్యాలు, మంచి కార్యాలు చేసేటప్పుడు కలిసిమెలిసి పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇంతటి చక్కని ఆధ్యాత్మిక కార్యక్రమానికి తనకు ఆహ్వానం పలకడం, తాను రావడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆధ్యాత్మికతను పెంచే ఆలయాలకు, ప్రార్థన ఆలయాలకు మతాలకు అతీతంగా పూర్తిస్థాయిలో సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ లను ఆయన అభినందించారు.

**ఆధ్యాత్మికం.. అత్యద్భుతం..**

శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతో చేగూరు గ్రామంలో ఒక్కసారిగా అత్యద్భుతమైన ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. దంపతులైన కొత్తూరు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక గౌడ్ లు అన్ని తామై ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు. భారీ ఎత్తున చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులందరికీ కావాల్సిన సదుపాయాలను ఈ దంపతులు సమకూర్చడం విశేషం. ఇంత మంచి ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే కాకుండా గ్రామానికి రాజకీయ ప్రముఖులను పార్టీలకు అతీతంగా ఆహ్వానించి అందరి మన్ననలు పొందారు. ఆధ్యాత్మికంగా గ్రామంలో ఎంత మంచి కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ఒక్కరి అభినందనలు అందుకున్నారు.

**అందరికీ కృతజ్ఞతలు.. మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్**

ఆధ్యాత్మికత వెల్లిలిసేలా గ్రామంలో ప్రతిష్టించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో రాజకీయాలకు ఆస్కారం ఉండదని, తాము ఆహ్వానించినట్లుగానే ప్రతి ఒక్కరూ తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని శివ శంకర్ గౌడ్ అన్నారు. గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్,వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, సోలిపేట శ్రీనివాస్, మనక సురేష్, కావలి భీమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ చారి, సర్పంచులు బుగ్గ సాలయ్య, గొల్లపల్లి అశోక్, కొమ్ము కృష్ణ, మల్లేష్, పబ్బయి శ్రీశైలం, మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్, కావలి కృష్ణ, సతీష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా టీఎన్జీవో అధ్యక్ష కార్దర్శులుగా యశ్వంత్ శ్రీనివాస్ రావు ఎన్నిక





**ఇబ్రహీంపట్నం మే 13 ప్రజాజ్యోతి:** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం (టీఎన్జీవో) రంగారెడ్డి జిల్లా కమిటీ ఎన్నికలు నాంపల్లిలోని రాష్ట్ర టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి హుస్సేన్ ఆదేశాల మేరకు జరిగిన, ఈ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర టీఎన్జీవో కేంద్ర సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ ముత్యాల సత్యనారాయణ గౌడ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడిగా ఊటు యశ్వంత్ (రెవెన్యూ శాఖ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ ప్రెసిడెంట్గా మాధవ్ గౌడ్ (హెచ్‌డబ్ల్యూఓ), వైస్ ప్రెసిడెంట్లుగా రంగయ్య (అగ్రికల్చర్), అంజాత్ అలీ (వైద్య శాఖ), రాజశేఖర్ (రెవెన్యూ), వాణి (ప్రణాళిక శాఖ) ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రావు (మెడికల్ శాఖ) బాధ్యతలు స్వీకరించగా, జాయింట్ సెక్రటరీలుగా శ్రీనివాస్, గాయత్రి, కార్తీక్, అమృత ఎన్నికయ్యారు. ట్రెజరర్గా ఆనంద్ సింగ్ (రెవెన్యూ శాఖ), ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంగాధర్, పబ్లిక్ సెక్రటరీగా శివ కుమార్ బాధ్యతలు చేపట్టారు. అలాగే ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా మల్లేష్ గౌడ్, నసీరుద్దీన్, వెంకటరెడ్డి, విజిత, శేఖర్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఊటు యశ్వంత్ మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, టీఎన్జీవో సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. సంఘంపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా పనిచేస్తానని చెప్పారు. రాష్ట్ర నాయకత్వం కూడా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో సమిష్టిగా పని చేయాలని సూచించింది. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొని నూతన కమిటీని అభినందించారు.

## కోలుకున్న మార్కెట్లు



**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. వరుసగా నాలుగు రోజులుగా నష్టాల్లో కదలాడిన సూచీలకు మెటల్, ఎనర్జీ, వినిమయ స్టాక్స్‌లకు కొనుగోళ్ల మద్దతుతో సూచీలు తిరిగి కోలుకున్నాయి. రూపాయి రికార్డు స్థాయిలో పతనం చెందడం, విదేశీ పెట్టుబడులు తరలిపోయినప్పటికీ తీవ్ర హెచ్చుతగ్గుదల మధ్య కొనసాగిన సూచీలు చివకు లాభాల్లోకి వచ్చాయి. వెయ్యి పాయింట్లకు పైగా కదలాడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 49.74 పాయింట్లు అందుకొని 74,608.98 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 33.05 పాయింట్లు ఎగబాకి 23,412.60 వద్ద నిలిచింది.

## పేదల వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోంది

**. 30 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్ పల్లి, మే 13 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పేద ప్రజలకు వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం తన క్యాంపు కార్యాలయంలో 30 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం కొంత మేర ఉపశమనం కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ వైద్యశాలలను ప్రజలు సద్వినియోగం చేసుకుని వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు.

## బక్రీద్ ముందు అక్రమ రవాణాపై కఠిన నిఘా

**– చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి, మే 13(ప్రజా జ్యోతి):** బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణాపై కఠిన నిఘా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తాండూర్, ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్టులను స్వయంగా తనిఖీ చేశారు. పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆమె స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల సరిహద్దుల నుంచి వచ్చే వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసులకు ఆదేశించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. చట్టాన్ని ఎవ్వరూ తమ చేతుల్లోకి తీసుకోకూడదని హెచ్చరించారు. కార్యక్రమంలో తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్, ధారూర్ ఇన్స్పెక్టర్ రఘు రాములు, ఎస్సై రాఘవేందర్, స్థానిక పోలీస్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బక్రీద్‌కు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

**– ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలి**

**– ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి, మే13(ప్రజా జ్యోతి):** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆమె మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, సరిహద్దులు, జాతీయ రహదారులు, సున్నిత ప్రాంతాల్లో 24 గంటల నిఘా కొనసాగుతోందన్నారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని, సంబంధిత పత్రాలు లేకుండా పశువుల తరలింపును కఠినంగా నిరోధిస్తామని హెచ్చరించారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే వారికి కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసిన ఎస్పీ, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం లేదా మత విద్వేషాలకు దారితీసే పోస్టులపై కూడా కఠిన నిఘా ఉంచుతున్నామని చెప్పారు. పండుగను పరస్పర గౌరవంతో, సామరస్యంతో జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 కు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మనోహరన్న



**బషీరాబాద్ మే 13 ప్రజా జ్యోతి :**బషీరాబాద్ మండలం పర్వత్ పల్లి గ్రామంలో నాడి మంజుల సుభాష్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో రెబ్బెన కట్ చేసి పూజ కార్యక్రమంలో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపిన తాండూరుఎమ్మెల్యేబుయ్యాని మనోహర్ రెడ్డి, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి శాలువతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి,సర్పంచ్ నరేష్, శంకరప్ప, నర్సిరెడ్డి, మాణిక్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్ శివం కి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్ మే 13 (ప్రజా జ్యోతి):** మేడ్చల్ నియోజకవర్గంలోని పూడూరు లో" శివం అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా డీసీఎం డ్రైవర్ గా పని చేయడం జరుగుతుంది... కొన్ని అనివార్య కారణాల వల్ల ఓనర్ యాదగిరి, డ్రైవర్ శివం నీ డ్యూటీ లో నుంచి తీసివేయడం జరిగింది... డీసీఎం ఓనర్ యాదగిరి, ఒక నెల వేతనం మొత్తం 16000/- వేల రూపాయలు డ్రైవర్ కి ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకుండా డ్రైవర్ శివం ని ఇబ్బంది పెడుతూ ఇవ్వాల్సిన వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ అతని పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ శివం కి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవి హుటాహుటిన డీసీఎం ఓనర్ యాదగిరి దగ్గరికి వెళ్లి అతని తో మాట్లాడి శివం కి రావలసిన వేత్తనం గురించి వివరించారు ఒక నెల వేత్తనం మొత్తం 16000/- వేల రూపాయలు, డ్రైవర్ శివం ఇప్పించడం జరిగింది... డ్రైవర్ శివం, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో... అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో వివాహ శుభాకార్యాలు, గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 13 (ప్రజా జ్యోతి):**కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని పలు వివాహ శుభాకార్యలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కొంపల్లి లో జరిగిన గడ్డం రాజేందర్ రెడ్డి గృహప్రవేశ వేడుకకు హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..

## ప్రమాదంలో గాయపడిన పాత్రికేయుడు శేషారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ మే 13(ప్రజా జ్యోతి ):** పాత్రికేయుడు శేషారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు శేషారెడ్డిని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. రుద్ర అశోక్. వేణు యాదవ్. పాపిరెడ్డి. సాయిలు యాదవ్. రాయి విగ్నేష్. మైలారం రాజు. సాయి నరసింహ. పాల్గొన్నారు

## శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారుల తనిఖీలు

దుబాయ్ వెళుతున్న ప్రయాణికుడు అరెస్ట్

ప్రయాణికుడి వద్ద 28.03 లక్షల విలువజేసే విదేశీ కరెన్సీ స్వాధీనం

రాజేంద్రనగర్, మే 13 (ప్రజా జ్యోతి) దుబాయ్ వెళుతున్న ప్రయాణికుడి వద్ద 28.03 లక్షల విలువ చేసే విదేశీ కరెన్సీ స్వాధీనం చేసుకున్న ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ప్రయాణికుడు హైదరాబాద్ నుండి (6ఇ–1465) ఇండిగో విమానంలో దుబాయ్ వెళ్లేందుకు శంషాబాద్ విమానాశ్రయం రావడంతో విమానాశ్రయంలో ప్రయాణికున్ని కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించగా అతని బ్యాగులో యూఎస్ డాలర్స్ ( విదేశీ కరెన్సీ ) ఉన్నట్లు గుర్తించారు. ప్రయాణికుని బ్యాగులో నుండి 30 వేల యూఎస్ డాలర్ ను స్వాధీనం చేసుకున్నారు. ప్రయాణికుడి నుంచి స్వాధీనం చేసుకున్న యూఎస్ డాలర్స్ విలువ భారత కరెన్సీలో 28.03 లక్షలు ఉంటుందని కస్టమ్స్ అధికారులు తెలిపారు. హైదరాబాద్ కస్టమ్స్ అధికారులు అక్రమ విదేశీ మారక ద్రవ్య రవాణాను భగ్నం చేశారు. ప్రయాణికుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కస్టమ్స్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ





**మల్కాజ్‌గిరి, మే 13: (ప్రజా జ్యోతి):** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని అల్వాల్ హిల్స్ రోడ్ నెం.11, పాకాల కుంట వద్ద గల శ్రీ మల్లికార్జున స్వామి (మల్లన్న) దేవాలయం పునర్నిర్మాణ పనులకు సంబంధించిన ప్రత్యేక భూమి పూజ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని దేవాలయ అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో పూర్తవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేవాలయాలు ఆధ్యాత్మికతకు కేంద్రాలుగా నిలుస్తాయని, సమాజంలో సాంస్కృతిక విలువలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ దేవాలయ అభివృద్ధికి తమ వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మటి నాగులు యాదవ్, మల్లేష్, సత్యనారాయణ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, డిల్లీ పరమేష్, శరణ్ గిరి, సర్వేశ్ యాదవ్, స్థానిక కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్‌టీఏ రద్దు చేయాలి : ఎన్ఎస్‌యూఐ నేత సమీరుద్దీన్




**చేవెళ్ల మే 13(ప్రజా జ్యోతి):** ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్ష నిర్వహణలో విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)ను వెంటనే రద్దు చేయాలని ఎన్ఎస్‌యూఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యుడు మహమ్మద్ సమీరుద్దీన్ డిమాండ్ చేశారు. బుధవారం చేవెళ్ల పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 3న దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్––2026 పరీక్ష పేపర్ లీక్ కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమన్నారు. పకడ్బందీగా నిర్వహించాల్సిన పరీక్షలో ప్రశ్నాపత్రం లీక్ కావడం పూర్తిగా ఎన్‌టీఏ వైఫల్యమేనని విమర్శించారు. పరీక్ష కోసం విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివితే.. పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించడం వల్ల తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేదంటే ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## మణికంఠ వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి






**నందిగామ, మే 13(ప్రజాజ్యోతి):** నందిగామ మండలం అంతిరెడ్డి గూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా నిర్వహకులు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జంగ నర్సింలు కుమార్, శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# వెస్ట్ వెంకటాపురం వెంకట్ సాయి నగర్ కాలనీలో బాక్స్ డ్రెయిన్ పనులు వేగవంతం





మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు

**అల్వాల్ మే :13 (ప్రజా జ్యోతి):** అల్వాల్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురం వెంకట్ సాయి నగర్ కాలనీలో దీర్ఘకాలంగా ఎదురవుతున్న మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు చేరడం, కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ కీలక అభివృద్ధి పనులను చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ పనులు సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు జరుగుతున్నాయి. ఆయన 2018 నుండి ఈ ప్రాంతంలో మురుగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తూ వస్తున్నారు. అదే కొనసాగింపుగా ప్రస్తుతం సుమారు రూ.2 కోట్ల 80 లక్షల వ్యయంతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులు చేపట్టినట్లు సమాచారం. పనులను కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోట లక్ష్మీకాంత్ రెడ్డి గారు ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతి, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతంగా మరియు నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. వర్షాకాలంలో మళ్లీ ఇలాంటి సమస్యలు తలెత్తకుండా దీర్ఘకాలిక పరిష్కార దిశగా ఈ బాక్స్ డ్రెయిన్ ప్రాజెక్ట్ కీలకంగా మారనుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మారుతి నగర్ ప్రాంతంలో కూడా సమానమైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక ప్రజలు ఈ పనులు త్వరగా పూర్తయితే మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ అభివృద్ధికి ఇది పెద్ద మైలురాయిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేబుల్ శేఖర్, డివిజన్ ప్రెసిడెంట్ సంజీవ్ గౌడ్, కిరణ్, దేవేందర్, సంజీవ, భాస్కర్, మల్లెల శివ, అశోక్ రెడ్డి, వీనస్ మేరీ, లక్ష్మి, బబిత, శ్రీనివాస్ గౌడ్, అలాగే కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీ వాసులు కేజీ. రంగారావు, జి. నర్సింగ్ రావు, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం





విద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

-----రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

విద్యాభివృద్ధిని ప్రోత్సహించడానికి శంషాబాద్ లో సర్పంచ్లకు, వార్డు సభ్యులకు ఒకరోజు వర్క్ షాప్ కార్యక్రమం

పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్లు, వార్డు సభ్యులు

**రాజేంద్రనగర్, మే 13 (ప్రజా జ్యోతి)** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ విద్యాశాఖ ఎడ్యుకేషనల్ వీక్ కార్యక్రమంలో భాగంగా విద్యాభివృద్ధిని ప్రోత్సహించడానికి బుధవారం రంగారెడ్డి శంషాబాద్ లోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్పంచ్లకు, వార్డు సభ్యులకు ఒకరోజు వర్క్ షాప్ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామం పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి తల్లిదండ్రులకు ఇష్టపడే విధంగా అభివృద్ధి చేయాలని ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు. ప్రజా ప్రతినిధులు తమ తమ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో అభివృద్ధి చేయడం గొప్ప బాధ్యత అన్నారు. వారి నాయకత్వం పిల్లల భవిష్యత్తును మార్చగలదు అని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం విద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిచ్చిందన్నారు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉదయం బ్రేక్ ఫాస్ట్ తో పాటు, సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రారంభించిందని, కాస్మోటిక్ పరికరాలను సైతం 200 శాతానికి పెంచి విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. 21 వస్తువులతో కూడిన స్పెషల్ కిట్స్ గురుకులాలలో చదివే విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఇటీవల జరిగిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో సైతం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఫలితాలు రావడం జరిగిందన్నారు. తెలంగాణలో గురుకుల ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఎంతోమంది విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం స్పెషల్ ఆఫీసర్ అనిత, శంషాబాద్ ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఎంపీడీవో మున్ని, ఎంపీఓ రమేష్ గౌడ్,నాయకులు గణేష్ గుప్తా,నీరటీ రాజు ముదిరాజ్, బండి గోపాల్ యాదవ్,మహేందర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, దండు ఇస్తారి, కోటేశ్వర్ గౌడ్, ఎలుగని ప్రభాకర్ గౌడ్, రాంగోపాల్, మహేందర్ ముదిరాజ్, అనిల్ కుమార్, అజయ్, శ్రీకాంత్ గౌడ్,అంజద్,ఆనంద్, మురళి యాదవ్, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న రాయుడు చెరువు పునర్జీవనానికి కాంగ్రెస్ నేతల చొరవ -- త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభం





- మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు

**అల్వాల్ మే 13 (ప్రజా జ్యోతి):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని చిన్న రాయుడు చెరువు ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురై, మురికికుంటగా మారిపోయిన పరిస్థితిపై మల్కాజిగిరి ఇంచార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు గ్రామాల జీవనాధారంగా, వ్యవసాయ అవసరాలకు ప్రధాన నీటి వనరుగా నిలిచిన చెరువులు నేడు పట్టణీకరణ ప్రభావంతో తమ సహజ స్వరూపాన్ని కోల్పోతున్నాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నతనంలో చెరువు పరిసరాల్లో పిల్లలు ఆడుకోవడం, స్నానాలు చేయడం, ఈతలు కొట్టడం వంటి ఆనందకరమైన వాతావరణం ఉండేదని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, చుట్టుపక్కల కాలనీల నుంచి పెద్ద మొత్తంలో డ్రైనేజీ నీరు చెరువులో కలుస్తుండటంతో నీరు పూర్తిగా కలుషితమై దుర్వాసన వెదజల్లుతోందని తెలిపారు. చెరువు పరిసరాల్లో దోమల వ్యాప్తి విపరీతంగా పెరిగిపోయిందని, దీంతో స్థానిక ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల భయంతో జీవనం సాగిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారిందని ఆయన హెచ్చరించారు.

ఈ సమస్యను గమనించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు చిన్న రాయుడు చెరువు పునర్జీవన పనులను ప్రారంభించి, దాని పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని లక్ష్మీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. చెరువులను కేవలం నీటి వనరులుగా కాకుండా పర్యావరణ సమతుల్యతకు కీలక ఆధారాలుగా పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. చెరువుల అభివృద్ధి ద్వారా భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన నీటి వనరులు, ఆరోగ్యకరమైన పర్యావరణం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం, స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధులు కలిసి ఈ చెరువు పునరుద్ధరణకు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే సమగ్ర ప్రణాళికతో చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేబుల్ శేఖర్, డివిజన్ ప్రెసిడెంట్ సంజీవ్ గౌడ్, కృష్ణ గౌడ్, కిరణ్, దేవేందర్, సంజీవ, భాస్కర్, మల్లెల శివ, అశోక్ రెడ్డి, వీనస్ మేరీ, లక్ష్మి, బబిత, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉంది...








విద్యాభివృద్ధిలో రాజీపడబోమన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి...

ఇకపై సరస్వతీ నిలయంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం....

పిల్లల భవిష్యత్తుకు విప్లవాత్మక మార్పులు తెస్తున్నట్లు వెల్లడి....

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే రంగారెడ్డి....

విద్యావారోత్సవాల్లో భాగంగా ప్రజాప్రతినిధులతో చర్చావేదిక.....

**ఇబ్రహీంపట్నం మే 13 ప్రజాజ్యోతి:** విద్యాకాంతులు విరాజిల్లేలా ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని.... విద్యారంగాభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తేలేదని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఉద్ఘాటించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో రూ. 3. 35కోట్లతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి, ధన్యవాదాలు తెలిపారు. దశాబ్దకాలంగా జూనియర్, డిగ్రీ కళాశాల తరగతులు ఒకే చోట షిఫ్ట్ ల వారీగా జరుగుతుండగా.... అనేక అవస్థలకు గురయ్యామని, ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో తమ కష్టాలు తీరిపోయాయని చెప్పారు. నూతనంగా నిర్మించిన తరగతి గదులు, ల్యాబ్ లు, ఇతర సదుపాయాలు, క్రీడాప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి..... విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత పాలకుల నిర్లక్ష్యధోరణి కారణంగా పదేళ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందనటానికి ఈ డిగ్రీ కళాశాల నిర్మాణతీరే నిదర్శనంగా మల్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా విద్యారంగాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగానే ఆరుట్లలో పబ్లిక్ స్కూల్, నియోజకవర్గానికో యంగిండియా స్కూల్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీలాంటి వాటి ఏర్పాటుతో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని.... ఆ దిశగానే ఆధునికమార్పులకనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తెచ్చి, కార్పొరేట్ ను తలదన్నేలా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రాధికతో కలిసి, విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా హాల్ టికెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో భూదాన్ బోర్డు రాజేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రాధిక, లెక్చలర్లు, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగ రెడ్డి మాజీ జెడ్పిటిసి భూపతిగళ్ల మహిపాల్, కౌన్సిలర్లు నీళ్ల భాను గౌడ్, రాందాస్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ డి రాజు, తాళ్ల మహేష్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల రాజశేఖర్ రావు, మంకాల దాసు, మహమ్మద్ సల్మాన్, మహమ్మద్ గౌస్, నాయకులు, దారు రాఘవేందర్, పి శ్రీకాంత్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలి





----రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నూతనంగా గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులను శంషాబాద్ మండలం పరిషత్ కార్యాలయంలో సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మే 13 (ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో నూతనంగా గెలుపొందిన సర్పంచులను, వార్డు సభ్యులను బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని అన్నారు. గ్రామంలోని ప్రజలు గ్రామ అభివృద్ధి చేస్తారని మీపై నమ్మకం ఉంచి గెలిపించడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని గ్రామ అభివృద్ధి చేసి నిలబెట్టుకోవాలని సూచించారు. గ్రామంలో అవసరమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, త్రాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు గ్రామంలో పర్యటిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను వారానికి ఒకసారి సందర్శించి అక్కడ ఉన్న సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు ఎన్ని నిధులైన ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసే గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం స్పెషల్ ఆఫీసర్ అనిత, ఎంపీడీవో మున్ని, ఎంఈఓ రమేష్ గౌడ్,నాయకులు నీరటీ రాజు ముదిరాజ్, సత్యనారాయణ గౌడ్, మహేందర్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్,ఆనంద్, సర్పంచులు ఎలుగని ప్రభాకర్ గౌడ్, కోటేశ్వర్ గౌడ్, రాంగోపాల్, సునీత సత్యనారాయణ గౌడ్, మౌనిక ఆంజనేయులు, సురేఖ రాజు, ఐలమ్మ రవి నాయక్,లక్ష్మి లింగం, రవీందర్ నాయక్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్‌పై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం

ఎన్‌టీఏను వెంటనే రద్దు చేయాలని డిమాండ్

విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడొద్దని హెచ్చరిక




**మొయినాబాద్, మే 13 (ప్రజా జ్యోతి):** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో ఆందోళన కలిగించిందని, పరీక్షల నిర్వహణలో జరిగిన అవినీతి మరియు నిర్లక్ష్యానికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో ఆశలు పెట్టుకొని నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షలకు సిద్ధమవుతుంటే, పేపర్ లీకేజీలు జరగడం చాలా దురదృష్టకరమని అన్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆరోపించిన ఆయన, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్‌టీఏను రద్దు చేసి, నమ్మకమైన మరియు పారదర్శకమైన కొత్త పరీక్షా విధానాన్ని తీసుకురావాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా, పరీక్షల నిర్వహణలో బాధ్యతాయుతమైన చర్యలు తీసుకోవాలని, పేపర్ లీకేజీలకు కారణమైన వారిపై కఠిన శిక్షలు విధించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

## ఫాతిమాపూర్ చర్చిలో వార్షికోత్సవ వేడుకలు

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దిలీప్ రెడ్డి సొంత ఖర్చులు రూ 2.లక్షలతో ముఖ్యదారం ఏర్పాటు

నల్గొండ బిషప్ దామన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు





**కొత్తూర్ మే 13 (ప్రజా జ్యోతి):** కొత్తూరు మండలంలోని ప్రసిద్ధిగాంచిన ఫాతిమాపూర్ చర్చి వార్షికోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నల్గొండ బిషప్ దామన్ కుమార్ హాజరై క్రైస్తవ సోదర సోదరీమణులకు ప్రత్యేక బోధనలు చెప్పారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దిలీప్ రెడ్డి సొంత ఖర్చులు రూ 2. లక్షలతో ముఖ్యదారం ఏర్పాటు చేశారు. ఈ పండుగలో గ్రామ ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సాయంత్రం క్రైస్తవులు ఫాతిమా మాత విగ్రహాలను కొవ్వొత్తులతో పాటలు,భజనల మధ్య ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సోలోమన్,అల్బిన్ రెడ్డి,దిలీప్ రెడ్డి, మారెడ్డి,ఇన్నారెడ్డి, జోసెఫ్ రెడ్డి, వినయ్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,బాల్రెడ్డి, జైపాల్ రెడ్డి,మథియాస్ రెడ్డి, యాగారెడ్డి,చిన్నపరెడ్డి, గురువులు, గ్రామస్థులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్‌ను ప్రేమ పేరుతో మోసం చేసిన ఎస్సై



**శేరిలింగంపల్లి, మే 13 (ప్రజాజ్యోతి):** మహిళా కానిస్టేబుల్‌ను ప్రేమ పేరుతో ఓ ఎస్సై మోసం చేశాడు. ఈ ఘటన కూకట్?పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అంతేకాక ఉన్నతాధికారులు సదరు ఎస్సైని సస్పెండ్ చేశారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. 2018 బ్యాచ్‌కు చెందిన ఎస్సై.సురేశ్ కుమార్ కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్నాడు. అతడికి హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఓ మహిళా కానిస్టేబుల్‌తో పరిచయం ఏర్పడింది. తర్వాత ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడంతో సురేశ్‌కు యువతి మరింత దగ్గరైంది. కొన్నాళ్ల తర్వాత పెళ్లి విషయంపై యువతి ఒత్తిడి చేసింది. అయితే సురేశ్ ఏవేవో సాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. ఇటీవల పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగినట్లు సమాచారం. ఎస్సై సురేశ్ తనను మోసం చేయడానికి యత్నిస్తున్నట్లు అనుమానం వచ్చి.. మహిళా కానిస్టేబుల్ గట్టిగా నిలదీసింది. దీంతో ఆమెపై ఎస్సై సురేశ్ ఎదురుతిరిగాడు. పెళ్లి చేసుకోవడం కుదరదని తేల్చి చెప్పాడు. దీంతో అతనిపై కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో యువతి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు సురేశ్‌ను విచారించడానికి ప్రయత్నించారు. అయితే సురేశ్ తన ఫోన్లు స్విచ్ ఆఫ్ చేయడంతో బాధిత యువతి ఇచ్చిన ఆధారాలతో పోలీస్ ఉన్నతాధికారులు అతణ్ని సస్పెండ్ చేశారు.

## శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**నందిగామ, మే 13(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ నందిగామ మండలం చెగూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు నూతన దేవాలయ ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తదితరులు. స్థానిక మాజీ ఎంపీపీలు దంపతులు శివశంకర్ గౌడ్, ప్రియాంక గౌడ్ తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ .... అంజనేయస్వామి ఆశీస్సులు మీ గ్రామ ప్రజలతో పాటు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజాలందరిపై చల్లని దీవెనలు ఉండాలని ఆ ఆంజనేయస్వామి వేడుకున్నట్టు తెలిపారు.. కొత్తూర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, చేగురు గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉపసర్పంచ్ ఆవులమంద శివశంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## హైవే పనులతో ప్రజలకు తిప్పలు

- అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్ల కోసం గ్రామస్తుల వినతి
- హైవే పిడి తో ఎంపీ కొండ చర్చలు



**చేవెళ్ల, మే 13(ప్రజా జ్యోతి):** అప్పా జంక్షన్--మన్నెగూడ జాతీయ రహదారి-163 విస్తరణ పనులతో చేవెళ్ల మండలంలోని పలుగ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖానాపూర్ గేట్, ఇంద్రారెడ్డి నగర్, నాంచేరి, ఘనపూర్, దేవరపల్లి, ఆలూరు గ్రామాల రైతులు, కూలీలు, ప్రయాణికులు అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్లు లేక అవస్థలు పడుతున్నారని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎంపీ తో గ్రామాల ప్రజలు తమ ఆవేదనను వెల్లిబుచ్చుకున్నారు. హైవే దాటేందుకు ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తోందని, సర్వీస్ రోడ్లు లేక కిలోమీటర్ దూరం తిరిగి వెళ్లాల్సి వస్తోందని గ్రామస్థులు వివరించారు. దీనిపై స్పందించిన ఎంపీ నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావుతో మాట్లాడి, గ్రామాల వద్ద అండర్‌పాస్‌లు, నాణ్యమైన సర్వీస్ రోడ్లు, బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, గోటూరి జైశంకర్ గౌడ్, సర్పంచ్ సింధూర వెంకటేష్, ఉపసర్పంచ్ పూర్ణచందర్, ఆలూరి కె.కృష్ణ, మోహన్ చవాన్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉద్దెమర్రి శ్రీవిష్ణు శివాలయం బ్రహ్మోత్సవాలు



**శామీర్ పేట్, మే 13,(ప్రజాజ్యోతి):** మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రిలో శ్రీ విష్ణు శివాలయం బ్రహ్మోత్సవాలు పూర్ణహుతితో బుధవారం ఘనంగా ముగిశాయి. గత మూడు రోజుల పాటు ఆలయంలో బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు. చివరి రోజు సుప్రభాత సేవతో మొదలుకొని వాయిద్య గోష్టి, నిత్య అర్చన, మూలమంత్ర హవనం, సుదర్శన హోమం, రుద్ర హవనం, బలిహరణం, మహాదాశీర్వచనం, ఋత్విక్ సన్మానం, తీర్థప్రసాదం వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించి ఆలయ 40వ బ్రహ్మోత్సవాలను మహాపూర్ణహుతితో ముగించారు. మూడు రోజుల పాటు వైభవంగా జరిగిన ఆలయ బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకల్లో పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వేదపండితులు మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి ఆశీర్వచనం చేశారు. అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసుకున్నామని ఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు 3 రోజుల పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ప్రతి భక్తుడికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించగలిగామని చైర్మన్ తెలిపారు. ప్రధానంగా బ్రహ్మోత్సవాలకు విజయవంతం అయ్యేందుకు సహకరించిన పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి,వివిధ ప్రాంతాల నుండీ విచ్చేసిన సేవకులకు, దాతలకు ఆలయ చైర్మన్ ఉమా మహేశ్వరి, ధర్మకర్తలు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజిరెడ్డి, ఆకుల నాగేష్ లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పేదింటి పెళ్లికి కౌన్సిలర్ అండ

- పుస్తెమెట్టలు అందజేసిన కౌన్సిలర్ కల్యాణి యాదగిరి



**చేవెళ్ల మే 13(ప్రజా జ్యోతి):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ 18వ వార్డు కౌన్సిలర్ మంగలి కల్యాణి యాదగిరి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. వార్డుకు చెందిన దాసరి లక్ష్మి కుమార్తె వివాహానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకుని పెళ్లికి అవసరమైన పుస్తెమెట్టలను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నానన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వామినై సేవలందిస్తానని తెలిపారు. వార్డు అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తానన్నారు. తమకు అండగా నిలిచిన కౌన్సిలర్‌కు దాసరి లక్ష్మి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల అభివృద్ధికి సహకరించాలి

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి
- ప్రజాప్రతినిధులకు ప్రత్యేక వర్క్‌షాప్





**చేవెళ్ల, మే 13(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. విద్యావారోత్సవాల్లో భాగంగా చేవెళ్ల నియోజకవర్గ స్థాయిలో సర్పంచ్‌లు, కౌన్సిలర్లకు నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. చిన్నారుల కోసం ప్రీ-ప్రైమరీ పాఠశాలలను ప్రారంభించి అవసరమైన సౌకర్యాలు సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు తమ పరిధిలోని పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి సుశీందర్ రావు మాట్లాడుతూ.. సర్పంచ్‌లు, కౌన్సిలర్లు పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యార్థుల నమోదు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీఓ, ఎంపీపీలు, ఎంపీడీఓలు, విద్యాశాఖ అధికారులు,

## విద్యార్థులను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలి

– జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

– దోస్ట్ ప్రవేశాలపై సర్పంచ్‌లకు అవగాహన



**చేవెళ్ల, మే 13(ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేవెళ్లలో నిర్వహించిన కమ్యూనిటీ కాన్‌క్లేవ్, అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల సర్పంచ్‌లకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన దోస్ట్ ప్రవేశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. గ్రామీణాభివృద్ధికి ఉన్నత విద్య ఎంతో అవసరమన్నారు. ప్రతి గ్రామంలో విద్యార్థులను డిగ్రీ విద్య వైపు ప్రోత్సహించాలని సర్పంచ్‌లకు సూచించారు. దోస్ట్ ప్రవేశ విధానం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేవెళ్లలో అందుబాటులో ఉన్న కోర్సులు, స్కాలర్‌షిప్‌లు, మౌలిక వసతులు, ఉద్యోగావకాశాలపై అధికారులు వివరించారు. ప్రభుత్వ డిగ్రీ విద్య ప్రాధాన్యాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులకు విస్తృతంగా తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన దోస్ట్ అడ్మిషన్ బ్రోచర్‌ను అతిథులు ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచన లత మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని విధాల సహకారం అందించేందుకు కళాశాల కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు, ఆర్డీవో, ఎమ్మార్వోలు ఎంపీడీవోలు, మున్సిపల్ చైర్మన్లు ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే మొదలుపెట్టాలి

భువన విజయం షటిల్ గ్రౌండ్ మెయింటెనెన్స్ ను ప్రైవేట్ వ్యక్తుల నుంచి తీసుకొని జిహెచ్ఎంసి తీసుకోవాలి

టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మే 13 (ప్రజా జ్యోతి)** : నియోజకవర్గ సమస్యల పరిష్కారార్థమై టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ బుధవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ను కలిశారు. సమస్యలపై విస్తృతంగా చర్చించారు. హౌసింగ్ బోర్డ్ నుండి హాఫీజ్పేట్ వెళ్లే రోడ్డు ను విస్తరించి కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, స్వాన్ లేక్ నాలా అసంపూర్తిగా ఉందని దాన్ని పూర్తి చేయాలని భువన విజయం షటిల్ గ్రౌండ్ మెయింటెనెన్స్ ను ప్రైవేట్ వ్యక్తుల నుంచి తీసుకొని జిహెచ్ఎంసి ఆధ్వర్యంలోని నిర్వహణ చేయాలని రమేష్ కమిషనర్ ను కోరారు. కెపిహెచ్బి కాలనీ పరిధిలోని ఎమినిటీస్ కోసం వదిలిన స్థలాలు అన్నిటికీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ కేపీహెచ్బీ కాలనీలో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ కు కమ్యూనిటీ హాల్ ను కేటాయించాలని రమేష్ వినతిపత్రంలో పేర్కొన్నారు. అల్లాపూర్ స్మశాన వాటిక మిగిలిపోయిన పనులు త్వరగా పూర్తిచేసిజూన్ 2న ప్రారంభించాలని సిఎంసి కమిషనర్ కు రమేష్ సూచించారు. ఆయా పనులు విషయమై ఆమె సానుకూలంగా స్పందించినట్లు రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాలి బాలాజీ, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం

–లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, మే 13 (ప్రజా జ్యోతి)** : ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం అని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కి చెందిన సయ్య సుల్తానా, అబ్దుల్ ఖదీర్ రూ.60,000 రూపాయల చెక్కు, బాలానగర్ డివిజన్ కి చెందిన సిహెచ్ మాణిక్యం, సిహెచ్ వెంకటేష్ కి రూ.40,000/–చెక్కులు మంజూరైనవి. ఇట్టి చెక్కులు కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ రూ.1,00,000/– రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీ హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, లక్ష్మణ్ గౌడ్, రామ్ మోహన్ రావు, రంగమోహన్, గోపాల్ చౌదరి, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గులాబీ నేత చిర్రా రవీందర్ యాదవ్‌కు అవకాశం దక్కేనా?

-మొదటిపేజీ తరువాయి

ఎంతో మంది అధికారం రాగానే పార్టీలో చేరి, అధికారం పోగానే వెంటనే కండువాలు మార్చారు. ప్రస్తుతం ఎన్నికలు అనగానే మళ్లీ పార్టీలోకి వచ్చి కలరింగ్ లు ఇస్తున్న వాళ్లను నిత్యం ప్రజలు చూస్తూ వస్తున్నారు. మళ్లీ ఎన్నికలు ముగియగానే చూద్దామన్నా గోడ దునికే బ్యాచ్ లీడర్లు ఒక్కరూ కూడా నియోజకవర్గంలో కనపడరనేది ప్రతిసారి నిరూపిస్తూ వస్తున్న వాస్తవం. కానీ అను నిత్యం స్థానిక ప్రజలతో పార్టీ కోసం పని చేస్తూ వస్తుండే వ్యక్తిగా ఉద్యమకారులైన చిర్రా రవీందర్ యాదవ్ నిలుస్తూ వస్తున్నారు.

**18 ఏళ్లుగా పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉద్యమ నేత చిర్రా**

ఉద్యమం మొదలు నుంచి ఉన్న ఆస్తులను అమ్ముకొని, పార్టీ కోసం చిర్రా రవీందర్ యాదవ్ పని చేస్తూ వస్తున్నారు. రూపాయి అవినీతికి పాల్పడని నేతగా చిర్రా రవీందర్ యాదవ్ కు గుర్తింపు ఉంది. మచ్చలేని నాయకుడిగా చిర్రా రవీందర్ యాదవ్ నిలుస్తున్నారు. దాదాపు 18 ఏళ్లుగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ వస్తున్న ఇలాంటి నికార్సైన ఉద్యమకారుడికి బాధ్యతలు అప్పగిస్తే సులభంగా విజయం సాధించడానికి అవకాశం ఉంటుందని గులాబీ క్యాడర్ బలంగా కోరుతుంది.

## బ్రహ్మయ్య సంస్మరణ సభను జయప్రదం చేయాలి

– సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య

– మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ

– స్థూప ఆవిష్కరణ, సభ ఆహ్వాన కరపత్రాల విడుదల

– ఈ నెల 15న స్థూపం ఆవిష్కరణ, సంస్మరణ సభ

– పాల్గొననున్న సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ

– చింతపట్లలో సంస్మరణ సభ సన్నాహక సమావేశం



**యాచారం, మే 13 (ప్రజాజ్యోతి):** కార్మిక ఉద్యమ నాయకుడు, మండల సీనియర్ నాయకుడు పెండ్యాల బ్రహ్మయ్య సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ పిలుపునిచ్చారు. చింతపట్లలో మండల కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మయ్య స్థూపావిష్కరణ, సంస్మరణ సభ సన్నాహక సమావేశంలో ఆహ్వాన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా యాదయ్య, నరసింహ మాట్లాడారు. సంస్మరణ సభ ఈనెల 15న ఉదయం 10 గంటలకు డిఎస్ఆర్ గార్డెన్ లో ఉంటుందని చెప్పారు. ఈ సభకు ముఖ్యులుగా సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ హాజరవుతారని చెప్పారు. శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజాసంఘాల నాయకులు, కార్మిక సోదరులు పెద్ద ఎత్తున సంస్కరణ సభలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ సభ్యుడు అంజయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు పీరాటి వెంకటయ్య, దంతుక పెద్దయ్య, కావలి జగన్ తావు నాయక్, కంబాలపల్లి విప్లవ్ కుమార్, ముచ్చర్ల లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో మహిళా కానిస్టేబుల్ ను నమ్మించి మోసం చేసిన ఎస్సై

కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు

ఎస్సైని సస్పెండ్ చేసి రిమాండ్ కు తరలించిన కూకట్ పల్లి పోలీసులు



**కూకట్ పల్లి, మే 13 (ప్రజా జ్యోతి) :** ప్రేమ పేరుతో మహిళా కానిస్టేబుల్ ను నమ్మించి మోసం చేసిన సంఘటనలో కూకట్ పల్లి పోలీసులు ఎస్సైని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన బుధవారం కూకట్ పల్లి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గతంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్లో సురేష్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో అదే స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ తో ప్రేమ పేరుతో వ్యవహారం నడిపి పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఆ సమయంలోనే సురేష్ ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి సన్నిహితంగా మెదిలాడు, కొంతకాలం తర్వాత సురేష్ ఉద్యోగరీత్యా మరొక ప్రాంతానికి బదిలీ అవడంతో మహిళా కానిస్టేబుల్ సురేష్ ను పెళ్లి చేసుకుందామని ఒత్తిడి చేయడంతో ఎస్సై మొఖం చాటేసాడు. వివాహం చేసుకోవాలని మహిళ కానిస్టేబుల్ ఒత్తిడి పెంచడంతో ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. చివరికి ఎస్సై మహిళా కానిస్టేబుల్ తో తెగేసి చెప్పడంతో ఇక్కడ బాధితురాలు మహిళా కానిస్టేబుల్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కొల్లూరు లో పనిచేస్తున్న ఎస్ఐ సురేష్ పై శాఖపరమైన చర్యల్లో భాగంగా సస్పెండ్ చేశారు. అనంతరం కూకట్ పల్లి పోలీసులు మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన ఆధారాలను పరిశీలించి బుధవారము సస్పెన్షన్ లో ఉన్నఎస్సై సురేష్ ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి

భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ప్రభు ముదిరాజ్



**రాజేంద్రనగర్, మే 13 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జర్నలిస్టు రవీందర్ గౌడ్ దంపతుల గృహప్రవేశం కార్యక్రమం బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, శంషాబాద్ మండలం ఇంచార్జ్ రాచమల్ల యాదగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు, సాయి కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభు ముదిరాజ్, తన స్నేహితుల తో కలసి గృహప్రవేశంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహం నిర్మించుకోవాలని. ప్రతి ఒక్కరి వ్యక్తి కలగా ఉంటుందని ఆ కలను సహకారం చేసుకోవడానికి ఎన్నో ఉడుదుడుకులు ఎదుర్కొంటేనే తప్ప నూతన గృహ నిర్మాణం చేసుకున్న రవీందర్ దంపతులను అభినందించారు.

## బస్సు డిపోలో మురికి నీటి సమస్య పరిష్కరించాలని డిసికి వినతి



**మేడ్చల్ , మే 13 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ బస్సు డిపో ఆవరణలో డ్రైనేజీ నీరు ప్రవహిస్తున్న సమస్యను పరిష్కరించాలని మేడ్చల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి బుధవారం డిపో సిబ్బంది వినతి పత్రం అందజేశారు. మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా రహదారికి ఇరువైపులా ఉన్న మురికి కాలువలు పూడ్చుకుపోవడంతో మురికి కాలువలో ప్రవహించాల్సిన నీరు మొత్తం మేడ్చల్ పట్టణంలోని బస్ డిపోలో చేరుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మురికి నీరు వల్ల దుర్గంధం, దుర్వాసన వెదజల్లుతుందని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు. అంతేకాకుండా దోమల సమస్య నిత్యం ఇబ్బంది పెడుతుందని వెంటనే స్పందించి సంబంధిత మురికి కాలువను శుభ్రపరచి బస్టాండ్ ఆవరణలోకి మురికి నీరు చేరకుండా చర్య తీసుకోవాలని నాయకులు కోరుతున్నట్లు డిపో సిబ్బంది వినతిలో పేర్కొన్నారు. మేడ్చల్ డిపో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి కృప భక్తులపై ఉండాలి





క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రిగా వాకిటి శ్రీహరి

అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణప్రతిష్ట

హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ క్యాంపు కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల స్వాగతం

**కొత్తూర్ మే 13 (ప్రజా జ్యోతి)** శ్రీ ఆంజనేయ స్వామి కృప భక్తులపై ఉండాలని క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రిగా వాకిటి శ్రీహరి అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం చేగూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నేత కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక గౌడ్ దంపతులు తదితర గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అంతకు మందు షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ క్యాంపు కార్యాలయానికి మంత్రి వచ్చారు. అక్కడ స్థానిక మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్ తదితర కాంగ్రెస్ నాయకులు మంత్రికి స్వాగతం పలికారు. ఆ తర్వాత ఎమ్మెల్యేతో కలిసి చేగుర్ గ్రామానికి వచ్చారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఎమ్మెల్యే, ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మంచనపల్లి ప్రియాంక శివ శంకర్ గౌడ్ దంపతుల మంత్రి ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్, వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, సోలిపేట శ్రీనివాస్, సురేష్, కావలి భీమయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ చారి, సర్పంచులు బుగ్గ సాలయ్య, గొల్లపల్లి అశోక్, కొమ్ము కృష్ణ, మల్లేష్, పబ్బయి శ్రీశైలం, మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్, సతీష్ పటేల్, కుమారస్వామి గౌడ్, సుదర్శన్ గౌడ్, కృష్ణ రెడ్డి, కౌన్సిలర్ రాజు నాయక్ పెంటయ్య, మురళీ మోహన్ అప్పి,సాదిక్, ముబారక్ అలీఖాన్,సయ్యద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.



## శర్వానంద్--శ్రీను వైట్ల క్రేజీ కాంబో.. హీరోయిన్‌గా మానస!

శర్వానంద్ వరుస విజయాలతో దూసుకుపోతూ ఇప్పుడు కామెడీ కింగ్ శ్రీను వైట్లతో కొత్త ప్రాజెక్ట్‌ను ఖరారు చేశారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో కూడిన ఈ సినిమా వినోదానికి సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ జోడించబోతున్నట్లు సమాచారం. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత అనిల్ సుంకర నిర్మాణంలో జులై 2026 నుంచి షూటింగ్ ప్రారంభమై వచ్చే సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన నటించబోయే హీరోయిన్‌గా మొదట పూజా హెగ్డే, మమితా బైజు వంటి స్టార్ హీరోయిన్ల పేర్లు ప్రచారంలోకి వచ్చినా తాజా సమాచారం ప్రకారం 'మిస్ ఇండియా' రన్నరప్ మానస వారణాసి ఎంపికైనట్లు టాలీవుడ్ టాక్. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాలో తన నటనతో మానస మంచి గుర్తింపు తెచ్చుకుంది. దాంతో మానస, శర్వాతో జోడీ కట్టడం ఫ్రెష్ ఫీల్‌ను తెస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ తుది దశలో ఉంది. త్వరలోనే హీరోయిన్‌తో పాటు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో 1960ల నాటి పీరియడ్ డ్రామా 'భోగి' షూటింగ్‌లో శర్వానంద్ బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర ప్రాంతాలతో ముడిపడిన ఈ పీరియాడిక్ స్టోరీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తున్నారు. ఇందులో రోహిత్ పాఠక్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. 'భోగి' చిత్రం ఆగష్టు 28, 2026న థియేటర్లలో విడుదల కానుంది.

## వన్స్‌మోర్.. అల్లు అర్జున్‌తో 'బుట్టబొమ్మ' రొమాన్స్..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ ప్రస్తుతం రాకా సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఇదిలా ఉంటే మరోవైపు తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేశాడు. ఏఏ23గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్ అయ్యేలా చేస్తోంది. పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట.

పూజా హెగ్డే ఇప్పటికే బన్నీతో కలిసి దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో సినిమాల్లో నటించింది. సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసిన ఈ బుట్టబొమ్మ మరోసారి అల్లు అర్జున్‌తో నటించబోతుందన్న వార్తను మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు, ఫాలోవర్లు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఏఏ23 ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. అల్లు అర్జున్ నటిస్తోన్న రాకా షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. గతేడాది రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన కూలీ సినిమాలో మోనికా సాంగ్‌లో మెరిసింది. విజయ్‌తో నటించిన జయనాయగన్ విడుదలకు రెడీ అవుతోంది. తెలుగులో దుల్కర్ సల్మాన్ డీక్యూ41లో హీరోయిన్‌గా నటిస్తోంది. మరోవైపు తమిళంలో నటిస్తోన్న కాంచన 4 చిత్రీకరణ దశలో ఉంది.

## ఇక 7 రోజులు మాత్రమే'.. బర్త్ డేకు బిగ్ సర్‌ప్రైజ్



జూనియర్ ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తోన్న పీరియాడికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్(ప్రచారంలో ఉన్న టైటిల్). ఈ చిత్రంలో కాంతార బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈనెల 20న యంగ్ టైగర్ బర్త్ డేకు ఏదైనా సర్‌ప్రైజ్ ఇస్తారా? అని వెయిటింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ నెల 20న జూనియర్ బర్త్ డే సందర్భంగా డ్రాగన్ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఇంకా కేవలం 7 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని చిత్ర బృందం ట్వీట్ చేసింది. దీంతో యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్, నవీన్ యేర్నేని, వై. రవిశంకర్, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది.



## సమంత 'మా ఇంటి బంగారం' కొత్త రిలీజ్ డేట్.. యాంగ్రీ లుక్‌తో అదిరిపోయిన పోస్టర్!

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం'పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. ఫీమేల్ సెంట్రిక్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తుండటంతో సినీ అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. మొదట ఈ సినిమాను మే 15న విడుదల చేయాలని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. దీంతో అభిమానులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. తాజాగా చిత్రబృందం అధికారిక ప్రకటనతో క్లారిటీ ఇచ్చింది. 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సంప్రదాయ పట్టుచీరలో కనిపిస్తున్న సమంత చేతిలో తుపాకీ పట్టుకుని సీరియస్, యాంగ్రీ లుక్‌లో కనిపించడం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను చూస్తుంటే సినిమాలో ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై మంచి బజ్ ఏర్పడగా.. తాజా పోస్టర్ ఆ హైప్‌ను మరింత పెంచింది. ముఖ్యంగా సమంత గత కొంతకాలంగా విభిన్న కథలను ఎంచుకుంటూ నటిగా కొత్త కోణాలను చూపిస్తోంది. ఈ క్రమంలో 'మా ఇంటి బంగారం' కూడా ఆమె కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటం మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు సినిమాకు అదనపు బలంగా నిలుస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక సమంతకు గత కొంతకాలంగా సోలో హిట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.



## ఉదయ్ కిరణ్ హీరోయిన్ మూవీ.. రిలీజ్ ఎప్పుడంటే?

నాజర్, అంజలి ప్రధాన పాత్రల్లో వస్తోన్న ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ ముసలోడికి దసరా పండుగ. ఈ సినిమాకు మనోహర్ దర్శకత్వం వహించారు. రమణా ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మాత రమణ వాళ్లె నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా మే 15న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సందర్భంగా నిర్మాత రమణ మాట్లాడుతూ.. "ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే రెండు గంటల పాటు కష్టాలన్నీ మర్చిపోయి హాయిగా నవ్వుకునేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాం. సినిమా అవుట్‌పుట్ పట్ల మేము చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నాం. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా ప్రతి ఒక్కరికి నచ్చుతుందని నమ్మకముంది. ఈ సినిమాను మా పితృ సమానులు దివంగత దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు అంకితమిస్తున్నాం" అని తెలిపారు. ఈ సినిమాలో అనిత (నువ్వు నేను ఫేం), కోవై సరళ, శరణ్య, సత్య కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీకి డి. ఇమాన్ సంగీతమందించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com